క్లుప్తంగా

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

అచ్చంపేట రూరల్: విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటునట్లు ఏఈ ఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని సబ్‌స్టేషన్ ఎదురుగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతు చేపట్టారు. శాశ్వత పరిష్కారం కోసం దిమ్మె ఎత్తును పెంచారు. ఇటీవల ఎస్ఈ కేవీ నర్సింహారెడ్డి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు బుధవారం నుంచి దిమ్మెలు, కంచెల ఏర్పాటు పనులు చేపట్టామని ఏఈ తెలిపారు. కార్యక్రమంలో ఫోర్‌మెన్ రమేష్, లైన్ ఇన్‌స్పెక్టర్లు లాలయ్య, లక్ష్మణ్, లైన్‌మెన్లు శేఖర్‌గౌడ్, వెంకటస్వామి, శ్రీను, చందు పాల్గొన్నారు.

డివిజన్ కమిటీ ఎన్నిక

అచ్చంపేట రూరల్: ఏకలవ్య ఎరుకల సేవా సంఘం డివిజన్ కమిటీని బుధవారం అచ్చంపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాములు, జనరల్ సెక్రటరీగా కంప శంకర్, గౌరవ అధ్యక్షుడిగా విజయ బాలభాస్కర్, ఉపాధ్యక్షుడిగా కంప శ్రీను, కోశాధికారులుగా అజయ్, సురేందర్, రవీందర్, ఆడిటర్స్‌గా మల్లయ్య, పురుషోత్తం, పాండుతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలి

పెద్దకొత్తపల్లి: మండలంలోని ముష్టిపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టాలని మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నర్సింహులు అన్నారు. బుధవారం గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ నాగమ్మ, కుర్మయ్య, సత్యం, మాజీ ఎంపీటీసీలు ఖాజా, రవికుమార్, చంద్రశేఖర్, శివశంకర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, నర్సింహ పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాల పంపిణీ

వెల్దండ: మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద గుండాల గ్రామానికి చెందిన మహిళ సంఘాల్లో ని మహిళ రైతులకు సబ్సిడీలో వచ్చిన వేరుశనగ విత్తనాలను బుధవారం సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లయ్య, రషీద్, పత్యనాయక్, బాబా, ఏఈఓ సురేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

చెంచుల సమస్యలు పరిష్కరించాలి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని పలు చెంచు గూడెలలో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చెంచు సంఘం జిల్లా నాయకుడు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అమరగిరి చెంచు గూడెన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు గూడెంలో తాగునీటికి చెంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెంతనే కృష్ణానది ఉన్న తాగునీరు లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చెంచులకు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు కూడా లేవన్నారు. చెంచు గూడెం, పెంటలలో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేసి కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమలో చెంచులు పాల్గొన్నారు.

సామూహిక వివాహాలకు ఏర్పాట్లు



అచ్చంపేట రూరల్: మున్సిపల్ కౌన్సిలర్ అప్పశివ ఆధ్వర్యంలో నవంబర్ 16న అచ్చంపేటలో నిర్వహించే ఉచిత సామూహిక వివాహాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సామూహిక వివాహాలకు దరఖాస్తు చేసుకున్న జంటలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శివ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంతో పాటు దేవరకొండ, నాగర్‌కర్నూల్ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామూహిక వివాహాలు చేసుకునే వారు పట్టణంలోని లింగాల రోడ్డులో ఉన్న అప్పశివ జ్యువెల్లర్స్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. బంగారు పుస్తె, వెండి మెట్టెలతో పాటు వధూవరులకు దుస్తులు, బీరువా, ఇతర గృహోపకార వస్తువులు ఇస్తామన్నారు. వివరాలకు సెల్: 7661008966ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, రఫీ, అక్బర్, శేఖర్ పాల్గొన్నారు.



కొల్లాపూర్ వరిదేల శమీవృక్షం వద్ద..



తిమ్మాజిపేట మండలం మరికల్‌లో..



మన్ననూర్‌లో ..

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద మహిళలు బొడ్డెమ్మలు, బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. చిన్నారులు కోలాటాల ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో గాయత్రిదేవికి ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఉమామహేశ్వరంలో చంద్రగంట అలంకారంలో దర్శనమిచ్చారు. కొల్లాపూర్ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని గజలక్ష్మి కొలిచారు. కల్వకుర్తి, తాడూరు, తిమ్మాజిపేట, కోడేరు, లింగాల, వెల్దండ, పెద్దకొత్తపల్లి, అమ్రాబాద్, మన్ననూరు అన్నపూర్ణదేవిగా అలంకరించారు.



ఉమామహేశ్వరంలో పూజలు చేస్తున్న భక్తులు



కల్వకుర్తిలో అన్నపూర్ణాదేవిగా వాసవి మాత



అమ్రాబాద్‌లో..



కల్వకుర్తిలో చిన్నారులకు సన్మానం



లింగాలలో..



కోడేరులో ..



పెద్దకొత్తపల్లిలో ..

హిందు సమాజం ఏకం కావాలి



చారకొండ: దేశం, ధర్మ, సమాజం కోసం హిందు సమాజం ఏకం కావాలని ఆర్‌ఎస్ఎస్ పాలమూరు విభాగ్ శారీరక్ ప్రముఖ్ భోగరాజు రాము పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని జూపల్లిలో ఆర్‌ఎస్ఎస్ మండల ఖండ, జూపల్లి శాఖ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎస్ఎస్ స్థాపించి విజయదశమి నాటికి వందేళ్లు పూర్తవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇంటింటికి జనజాగరణ చేపడుతునట్లు పేర్కొన్నారు. చౌదర్ల రాజ్‌కుమార్, కొక్కురు అంజి, ఎల్క అల్లాజి, సీహెచ్ బన్ని, అనిల్, రాము, రాజేష్, సిద్దు తదితరులు యువకులు ఉన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్ మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్‌లో చేరే విద్యార్థులకు చదువు, ఉద్యోగ అవకాశాల్లో లభించే ప్రాధాన్యతను తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంతోష్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

అమ్రాబాద్: పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రమైన పదరలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాన్ని సీఐ శంకర్‌నాయక్, ఎస్ఐ సద్దాంహుస్సేన్‌లతో కలిసి ఆయన సందర్శించారు. మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను ఉత్సవాల నిర్వాహకులు సన్మానించారు.

కల్వకుర్తిలో బతుకమ్మ ర్యాలీ



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని వందేమాతరం ఫౌండేషన్, మానవత ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ, మై విలేజ్ మోడల్ విలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, మహిళలు బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



తిమ్మాజిపేటలో అగ్రి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సేఫ్టీ అధికారులు

తిమ్మాజిపేట: అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే అప్రమత్తంగా వ్యవహరించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నుండి బయట పడవచ్చని నాగర్‌కర్నూల్ జిల్లా ఫైర్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ జిల్లా ఆఫీసర్ మాట్లాడుతూ హఠాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఏలా స్పందించాలనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ అనసూయ, ఫైర్ కానిస్టెబ్లు, ఆధ్యాపకులు వెంకన్న, వెంకటయ్య, శోభారాణి, తులసి, జయలక్ష్మి, విజయలక్ష్మి, ప్రయదర్శిని, శంషాద్, జంగయ్య, శ్రీనివాసరావు, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అగ్నిప్రమాదాల నివారణపై కొల్లాపూర్ ఫైర్ సెక్షన్ ఆఫీసర్ కురుమూర్తి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారించే చర్యలు ప్రయోగత్మకంగా చేసి చూయిస్తూ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహులు, అధ్యాపక బృందం, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

వెల్దండ: పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పీడీఎస్‌యూ సంఘం ఎంతో కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల పీడీఎస్‌యూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యువతుల ఆరోగ్యంపై అవగాహన

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో 14 నుంచి 18 ఏళ్ల వయస్సు ఉన్న బాల బాలికల ఆరోగ్యంపై బుధవారం ప్రముఖ వైద్యురాలు రమ్య సౌజన్య అవగాహన కల్పించారు. పాఠశాలలో, కళాశాలలో ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించడంతోపాటు ఆరోగ్యం పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీం, సీఐ నాగార్జున, మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ, వసంత, ఏపీఎం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల తంటాలు



లింగాల: మండలంలో యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ దగ్గర బుధవారం యూరియా కోసం ఎగపడ్డారు. పోలీసు బందోబస్తు మధ్య టోకెన్లను పంపిణీ చేస్తూ ఎకరాకు ఒక బస్తా చొప్పున సరఫరా చేయగా అరకొరగా వచ్చిన యూరియా వచ్చిన రైతులకు ఏ మాత్రం అందక నిరాశతో వెనుదిరిగారు. ప్రైవేటు డీలర్ల దగ్గర యూరియాను కొనుగోలు చేయాలంటే అదనంగా మరో క్రిమి సంహారక మందును కొనుగోలు చేసిన వారికే విక్రయిస్తున్నారు. డీలర్లు గ్రామాలలో యూరియాను కృతిమ కొరత సృష్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

పశువుల పాక ఏర్పాటుకు భూమి పూజ

మన్ననూర్: ప్రజా ప్రభుత్వంలో చేపడుతున్న పనుల జాతరలో భాగంగా బుధవారం మన్ననూర్‌లోని రైతులు పెర్ముల కొండయ్య, జనార్దన్, బాలయ్య తదితర రైతుల పొలాల్లో పశువుల పాక ఏర్పాటు కోసం ఈజీఎస్ ఏపీఓ రఘుమూర్తి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. టెక్నికల్ అసిసెంట్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ నాయక్, గ్రామస్తులు రవి నాయక్, బుచ్చయ్య, సైదులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పించాలి

లింగాల: చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను నేర్పాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గిరిజ కోరారు. పోషణ మాసోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని అప్పాయపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో వేడుకలను నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. ఏఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు సువర్ణ, స్వాతి, సలెమ్మ, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు భాగ్యశ్రీ, భాగ్యమ్మ, తల్లులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

కొల్లాపూర్: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పట్టణంలోని ఆర్ఐడీ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాకు విద్యావంతులు హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిరాజు, రామ్‌చరణ్, కిషోర్‌గౌడ్, గౌతమ్‌ప్రసాద్, మహిపాల్, రామకృష్ణ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారి సహకారంతో భవిష్య భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆస్పత్రి వద్ద రోగులకు వైద్యాధికారులు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఇస్మాయిల్, ప్రోగ్రామ్ ఆఫీసర్ మీనాజ్, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

కొల్లాపూర్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివవర్మ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివవర్మ మాట్లాడారు. కార్మికులకు నెలకు రూ.26 వేల కనీసం వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జ శేఖర్, వెంకటరమణ, నాయకులు సలీం, రాము, రమేష్, బాలస్వామి, వెంకటస్వామి, రామస్వామి, చంద్రకళ తదితరులు ఉన్నారు.



పీఎం శ్రీవిద్యను కొనసాగించాలి

కొల్లాపూర్: పీఎం శ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలని అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.నీరజ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివవర్మ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన సెక్రటేరియట్ ముట్టడి చేపట్టనున్నట్లు వెల్లడించారు. సెక్రటేరియట్ ముట్టడికి అంగన్‌వాడీ వర్కర్లు తరలిరావాలని వారు కోరారు.

కలెక్టర్‌ను కలిసిన అడిషనల్ ఎస్పీ

నాగర్‌కర్నూల్: అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు బుధవారం కలెక్టర్ బదావత్ సంతోష్‌ను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో జైలుశిక్ష

కల్వకుర్తి టౌన్: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన నిందితులను బుధవారం కల్వకుర్తి జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. తాడూర్ మండలం మేడిపూర్‌కు చెందిన దాసుకు ఒకరోజు జైలుతో పాటుగా రూ.100లు జరిమానా, వంగూర్ మండలంలోని పోల్కంపల్లికి చెందిన సైదులుకు ఒకరోజు జైలుశిక్షతో పాటుగా రూ.600 జరిమానాను జడ్జి విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

పేదలకు అండగా ఉంటాం



వెల్దండ: పేదలకు అండగా ఉంటామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పల్గుతండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపుగా 250 మందిపైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. నాయకులు నారాయణ, రవీందర్, రమేష్‌నాయక్, గేమ్య, బిచ్యనాయక్, రాజు, జీవుల, హర్యానాయక్, భాస్కర్, రఘు, సాయి, నరసింహ, గోప్య ఉన్నారు.

ఏబీవీపీ రాస్తారోకో



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వంత భవనం నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో 167కే జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నియోజకవర్గ కన్వీనర్ భరత్, రమేష్‌లు మాట్లాడుతూ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోయారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడంతో జాతీయ రహదారిపై కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జాం అయ్యింది. ఘటన స్థలానికి ఎస్ఐ సతీష్ చేరుకొని సమస్యను కలెక్టర్, డీఐఓల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. బంగారు బాబు, ప్రసాద్‌కుమార్, శివ, జ్ఞానేశ్వర్, రామకృష్ణ, చందు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి

మన్ననూర్: ఆదివాసి చెంచులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతూ చెంచులు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేశారు. బుధవారం మన్ననూర్‌లోని ఐటీడీఏ కార్యాలయం వద్దకు వచ్చిన లింగాల, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్ మండలాలకు చెందిన పక్కా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులైన కొంత మంది చెంచులు పీఓ లేకపోవడంతో కార్యాలయం అధికారి ఏఓ జాఫర్ ఉసేన్‌తో మాట్లాడి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెంచులు మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఆదివాసి చెంచుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఇప్పటికే 530 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన సంగతి విధితమే అన్నారు. అంతంతమాత్రంగా ఉన్న ఆర్థిక పరిస్థితులతో ఇళ్లు నిర్మించుకునే స్తోమత, స్థాయి చెంచులకు లేదన్నారు. ఈదమ్మ, వీరస్వామి, పెద్దిరాజు, గోపి, వెంకటస్వామి, ఈదయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

వెల్దండ: మండలంలోని తుంకిబండతండాకు చెందిన వడ్యావత్ రాములుకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.24 వేలు మంజూరయ్యాయి. బుధవారం బాధిత కుటుంబానికి కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ కృష్ణ చెక్కును అందజేశారు. నాయకులు లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, ప్రవీణ్‌నాయక్, రవినాయక్, బాలునాయక్, రమేష్‌నాయక్, కేశ్యనాయక్ తదితరులు ఉన్నారు.

చిన్నారులకు వైద్య శిబిరం



బిజినేపల్లి: స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాలెం పీహెచ్‌సీలో బుధవారం చిన్నారులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 130 మంది చిన్నారులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. డీఎంహెచ్ఓ కె.రవికుమార్, డా. సుష్మజ, పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక, సిబ్బంది కృష్ణమోహన్, సాయిరాం గౌడు, సత్యలక్ష్మి, శాంతి, రాజేశ్వర్, గోవింద సుజాత, గజవర్ధనమ్మ పాల్గొన్నారు.

రోడ్లను శుభ్రం చేయాలి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని పలు గ్రామాలలో అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయని వాటిని వెంటనే శుభ్రపరచాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నార్లాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం వల్లనే రోడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీలకు నిధులిచ్చి ఆదుకోవాలని కోరారు.

రూ. 50 వేలు విరాళం



చారకొండ: మండలంలోని ఎర్రవల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రవల్లి తండాలో నూతనంగా సంతోషి మాత దేవాలయం, విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సూగురు సాయికుమార్ బుధవారం దేవాలయ కమిటీ సభ్యులకు రూ.50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బిక్కు నాయక్, సూర్య నాయక్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

రతన్‌సింగ్‌కు ఎమ్మెల్యేల నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి రూరల్: పట్టణంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రతన్‌సింగ్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రతన్‌సింగ్ కుమారుడు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్‌ను వారు పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు నాణ్యతగా చేపట్టాలి

అమ్రాబాద్/ఉప్పునుంతల: అమ్రాబాద్‌లో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు నాణ్యతగా చేపట్టాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. బుధవారం రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో నూతనంగా ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా మండల కాంప్లెక్స్ ఆవరణలో భవిత భవనానికి భూమి పూజ చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు హరినారాయణగౌడ్, ఖైరత్, శివ, సురేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

అచ్చంపేట రూరల్: ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేస్తున్న డైలీవైజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు మల్లేష్, ఆశ్రమ పాఠశాల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, సీపీఎం మండల కార్యదర్శి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు అందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, వర్కర్లు పద్మ, ఎల్లమ్మ, బాలమణి, గౌరమ్మ, రాజు, ఓంప్రకాష్, నర్సింహ, సుధాకర్, శంకరమ్మ పాల్గొన్నారు.